సంక్రాంతి వచ్చిందె తుమ్మెద


వడలిలో భోగి మంటలు వేస్తున్న యువత

పాలకొల్లు సెంట్రల్/పెనుగొండ/పాలకొల్లు అర్బన్/మొగల్తూరు: సంక్రాంతి పండుగ సందర్భంగా మొదటి రోజు భోగి పండుగను ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. శనివారం పట్టణంలో ధర్మ పరిరక్షణ ఆధ్వర్యంలో, పట్టణ ముఖ్య కూడళ్లలో యువకులు వేకువజాము నుంచి కలప దుంగలను తీసుకువచ్చి ఒకచోట పేర్చి భోగి మంటలను వెలిగించారు. అలాగే ఇళ్ల వద్ద సాయంత్రం చిన్నారులకు భోగి పండ్లను పోశారు. గాదె వెంకన్న, కేవీ కృష్ణవర్మ, మేడికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు. పెనుగొండ, ఆచంట మండలాల్లో తెల్లవారు జాము నుంచి ప్రధాన కూడళ్లలో భోగి మంటలు వేశారు. అలాగే మొగల్తూరు మండలంని రామన్నపాలెం పంచాయతీ ఆకన వారి తోటలో యర్రంశెట్టి వారి ఇంట సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. సుమారు 250 మీటర్ల పొడవైన భోగి పిడికల దండను తీసుకుని వెళ్ళి భోగి మంటల్లో వేశారు.



సంప్రదాయబద్ధంగా కోడి పందేలు


పందెంలో తలపడుతున్న కోళ్లు

నరసాపురం/మొగల్తూరు/పాలకొల్లు అర్బన్/పెనుమంట్ర: నరసాపురంలో కోడి పందేలను శనివారం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పట్టణంలోని వీవర్స్‌కాలనీ, రుస్తుంబాధ, పీచుపాలెం, లక్ష్మణేశ్వరం ప్రాంతాల్లో పందేలు వేశారు. అలాగే మొగల్తూరు మండలంలోని మొగల్తూరు, ముత్యాలపల్లి, వారతిప్ప, దారతిప్ప, కాళీపట్నం, రామన్నపాలెం, కేపీ పాలెం, పేరుపాలెం గ్రామాల్లో కోడి పందేలు నిర్వహించారు. పాలకొల్లు మండలంలోని తిల్లపూడి, శివదేవునిచిక్కాల, దగ్గులూరు, లంకలకోడేరు, వాలమర్రు, వడ్లవానిపాలెం, గొల్లవానిచెరువు, పూలపల్లి గ్రామాల్లో కోడి పందేలు ఉత్సాహంగా సాగాయి. పెనుమంట్ర మండలంలోని ఆలమూరు, నత్తారామేశ్వరం, మాముడూరు, గరువు గ్రామాలో శనివారం కోడిపందేలు ప్రారంభమయ్యాయి. ప్రధా నరహదారుల ప్రక్కనే కోడిపందేలు నిర్వహించడంతో రోడ్లన్నీ కార్లు, మోటారు సైకిళ్లతో నిండిపోయాయి.



గోస్తనీ నది కాలుష్య నివారణకు కృషి

పెనుమంట్ర: ఒకప్పుడు స్వచ్ఛమైన జలధారగా ప్రవహించి, పవిత్రనదిగా పేరుఉన్న గోస్తనీ నదిలో జలకాలుష్య నివారణకు కృషిచేస్తానని రాజమహేంద్ర విద్యాసంస్థల అధినేత, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తేతలి కాశీవిశ్వరరెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాలు సందర్భంగా స్వగ్రామమైన పెనుమంట్ర వచ్చిన ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి జగన్మోహన్‌రెడ్డి సీఎం కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు కర్రి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి కల్యాణోత్సవాలు

నరసాపురం రూరల్: మండలంలోని వేములదీవి కాపులకొడపలో వెంకటేశ్వరస్వావారి, పసలదీవి కోదండ రామాలయంలలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శనివారం గోదాదేవి కల్యాణం ఘనంగా నిర్వహించారు. పసలదీవి గ్రామంలో నెల రోజుల నుంచి తిరుప్పావై ప్రవచనాలను ముడుంబై వెంకటాచార్యులు చెబుతున్నారు. అలాగే శనివారం వేములదీవి వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీమాన్ పెద్దింటి అరుణ్‌కుమారాచార్యులు ఆధ్వర్యంలో గోదాదేవి కల్యాణాన్ని నిర్వహించారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: భోగి పండుగను పురస్కరించుకుని మొగల్తూరులోని రుక్మిణీ సత్యభామా సమేత రాజగోపాలస్వామి ఆలయంలో గోదా సహిత రంగనాయకస్వామి వారి శాంతి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సుదర్శనం లక్ష్మీ నర్సింహాచార్యులు, రామశేషాచార్యులు, రామకుమార్ ఆచార్యులు ఆద్వర్యంలో నిర్వహించిన కల్యాణానికి గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అపూర్వ కలయిక

పెనుగొండ: గత స్మృతులను కుటుంబ సభ్యులకు వల్లె వేసుకొంటూ ఆనాటి అల్లరి వేషాలకు తలచుకొంటూ ఆచంట మండలం వల్లూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998-99 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. శనివారం పాఠశాల ఆవరణలో ఉదయం నుంచి స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడిపారు.

పెనుగొండలో

పెనుగొండ జెడ్‌ఎస్‌వీఆర్ ఉన్నత పాఠశాలకు చెందిన 1984-85 పూర్వ విద్యార్థులు స్థానిక లక్ష్మీ జనార్థన స్వామి కల్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఆనాటి 12 మంది గురువులను సత్కరించారు. కమిటీ ప్రతినిధులు ఆదిరెడ్డి శ్రీనివాసరావు, పులవర్తి రెడ్డియ్యగుప్త, బొబ్బిలి సత్యనారాయణ, చిన్నం గెరటా రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా పుంతలో ముసలమ్మ జాతర

పాలకొల్లు సెంట్రల్: స్థానిక రామగుండం పార్కు వద్ద ఉన్న శ్రీ పుంతలముసలమ్మ జాతర మహోత్సవాలు శనివారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజులుపాటు జాతర నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

పూలపల్లి బ్రాంచి, పి.పి.రోడ్, పూలపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా-534260

స్వాధీనత ప్రకటన (సింబాలిక్)

APPENDIX IV and (2)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 నెం.3 ఆఫ్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ... డి.05-09-2022 ... బకాయి **రూ.20,85,468/-** ... **రుణగ్రహీత: శ్రీ కొండా పార్థసారథి, తండ్రి: వెంకట రమణ**, డోర్ నెం.4-447/26, ... పూలపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా-534265. అకౌంట్ నెంబర్లు: **హెచ్‌యల్-39902422635, సురక్ష-39968310385** ... **ది:05-09-2022** ...

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) సదరు రూల్స్ యొక్క రూల్ "8"తో ... సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన **శ్రీ కొండా పార్థసారథి** గారి ఆస్తిని దిగువ సంతకందారు **ది.10-01-2023**న స్వాధీనం చేసుకొన్నారని ... మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపబడమైనది.

... **ది.10-01-2023**న ... బకాయి **రూ.23,16,156/-** ... వడ్డీ + ఖర్చులు ...

రుణగ్రహీతలు మరియు హామీదారులు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం ...

స్థిరాస్తి వివరములు-1

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, ... పూలపల్లి గ్రామ పంచాయితీ పరిధి, ... ది:28-10-2020 **శ్రీ కొండా పార్థసారథి, తండ్రి: వెంకట రమణ** గారికి చెందిన ఆస్తి. **ఎ-షెడ్యూల్:** ఆర్.యస్.నెం.262, 263, 275/5, 8, 10లోని ప్లాట్ నెంబర్లు: 125, 126, 135, 136లోని విస్తీర్ణం 800 చ.గజాలు ... 40 చ.గజాలు. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ... ప్లాట్ నెంబర్లు: 124 & 137, పడమర: రోడ్డు, ఉత్తరం: ... ప్లాట్ నెంబర్లు: 127 మరియు 134.

బి-షెడ్యూల్: ... ఫ్లాట్ నెం.404లోని 1060 చ.అడుగుల అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు: వరండా, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ... ఫ్లాట్ నెం. 408.

ప్రదేశం: పూలపల్లి బ్రాంచి
తేది: 10-01-2023

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సండే క్లాసిఫైడ్స్

Education

■ దివ్యాంగులకు & పేదవారికి సమర్థనం ట్రస్ట్, గుంటూరు నందు ఉచిత వసతి, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, BPO స్కిల్స్ నందు శిక్షణ కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. 6364867800, 9985800794 [G-5909]

Real Estate

PLOT FOR SALE

■ జంగారెడ్డి గూడెం, త్రివేణి కాలేజి & హైస్కూల్ దగ్గర్లో, ఇండ్ల మధ్య ఓపెన్ ప్లాట్లు, 612 గజాలు అమ్మబడును. ✆ 62812 83808, 81433 64567 [B-786706]

■ 355 Sq.yds East Face Road Open Plot at NGO's Colony, Near Rly. Station Kaikalur, Direct Party. No Brokers. Ph : 98488 06699 [V- 1695]

■ చింతలపూడి మండలం ప్రగడవరంలో 75 సెంట్లు భూమిలో 3 షెడ్లు దాంట్లో మేతఆడే మిషనరీతో అమ్మబడును. ఫోన్: 99487 82842, 77804 34363 [V-1700]

■ కేవలం 7 లక్షలకే 25 సెంట్ల భూమి & 100 ఎర్ర చందనం మొక్కలతో స్పాట్ రిజి. 10 సం॥ తరువాత అధిక ఫలసాయం. మీ పిల్లల భవిష్యత్తుకు లాభదాయకమైన పెట్టుబడి. భవిష్యత్ ఆర్థిక అవసరాలకు భరోసా ఎర్రచందనం సాగు ఒక్కటే మార్గం. వాయిదా పద్ధతి కలదు ✆ 96031 84207, 96661 66407 [B-2260]

FLAT FOR SALE

■ శ్రీ సాయితేజ రెసిడెన్సీ నందు 3BHK (1550 చ॥అ॥) తూర్పుఫేస్ ఫ్లాట్స్ ఏలూరు సత్రంపాడు పంచాయితీ ఆఫీసు ఎదురుగా గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. 43 లక్షలు మాత్రమే. ✆ 92464 11088 [B-790]

■ తణుకు, NHకు దగ్గరలో సాయిశ్వేత హాస్పిటల్ రోడ్‌లో నల్లా సూర్యనారాయణ లేఅవుట్‌లో, నిర్మాణంలో వున్న 2 BHK సూపర్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో అమ్మబడును ✆ 94921 40007, 81068 66778 [B-757]

■ కొవ్వూరు సత్యవతినగర్‌లో కుబేరా ఎన్‌క్లేవ్ నందు 3BHK ప్రీమియం ఫ్లాట్స్ N/F రెడి టు ఆక్యుపై లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకము. సంప్ర॥ 9143945678, 9490159505. [C-781279]

■ Eluru: Manchem Apparao Nagar Beside Palagudem. 2BHK 2nd & 3rd Floor west facing (1005 Sft) and 1st, 2nd & 3rd Floor east (971 sft) facing Flats are for sale. Ph: 8340512162 [H-792775]

LAND FOR SALE

■ హైదరాబాద్‌లోని మహేశ్వరం, మన్‌సాన్‌పల్లి, నాగారం, తుమ్మలూర్, దుబ్బచర్ల, శ్రీశైలం హైవేలోని భూములు & రీసేల్ ప్లాట్లు కొనబడును. సంప్ర: ✆ 99665 21191 [B-786659]

రొయ్యల చెరువు అమ్మబడును.

■ నిడమర్రు మండలం, పెదనింద్రకొలను గ్రామంలో, అన్ని వసతులు వున్న 13.5 ఎకరాల రొయ్యల చెరువు అమ్మకం. సంప్ర: 9989999599 [P-1213269]

LEASE

■ Warehouse Available for Lease near Lanchester Road, Guntur, 16000 Sft. Space Situated on 7000 Sq. yards Land. Cont.: 8790205228. [HA-3268]

HOUSE FOR SALE

■ ఏలూరు చోదిమెళ్ళ 150 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ పూర్తివాస్తు, సిమెంటురోడ్లు, క్లియర్ టైటిల్‌తో Individual House Ready to Occupy. Cont: 95535 11126 [G-1024]

■ తణుకు ఇరగవరం రోడ్ కొమరవరం, దినకర స్పిన్నింగ్‌మిల్ ఎదురుగా వాసవీనగర్‌లో 100, 110, 120, 150, 202 చ॥గ॥లలో ఉన్న గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకం. ఫోన్: 98855 00118, 98664 38104 [V-1701]

BUILDING CONSTRUCTION

■ మీ భవనాలను మేం నిర్మిస్తాం. పూర్తి నాణ్యతతో, అన్ని వసతులతో నిర్మిస్తాం. 2/3 బెడ్ రూం హౌస్ : రూ. 24-30 లక్షలు / 4 బెడ్ రూం డూప్లెక్స్ : రూ.30-35 లక్షలు. హర్ష ఇంజనీర్స్ & బిల్డర్స్. ఫోన్: 98481 26426, 83281 00912 [V-1699]

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకుల్లో, ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నవి విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 81795 84939 [R-5488]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786658]

Wanted

WANTED

■ ప్రముఖ ఏలూరు Z ల్యాబ్ నందు పనిచేయుటకు శాంపిల్ కలెక్షన్ బాయ్స్ & టెక్నీషియన్స్, Q: DMLT, B.Sc MLT & M.Sc బయోకెమిస్ట్రీ సీనియర్స్ కావలెను. సంప్ర: 9133332189, 7399919919 [P-1117276]

■ Male బెడ్‌రిడెన్ పేషెంట్‌ని చూసుకొనుటకు అనుభవం కలిగిన కేర్ టేకర్స్ / కాంపౌండర్ పాస్‌పోర్ట్ కలిగినవారు సింగపూర్‌కి కావలెను. నెలకి Sal: 25K ✆ 78158 35561, 90322 56909 [B-798]

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-781]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776041]

■ శ్రీహర్ష ఓల్డేజ్ హోమ్ YSR సర్కిల్ వద్ద, విజయవాడ, Rmp లు, నర్సులు, ఆయాలు, వంట మనిషి కావలెను. వయసు 20 నుండి 50సం. ఫోన్ : 9652423559 / 7093911010 / 9573000987. [HA-760]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.